భారతి

జపాన్ వీఫజ్రడ్ కటాలో ఎనకా గత సోమవారం మధ్యాహ్నం మద్రాసు హైరోట్టును సందర్శించారు

చిన్నకథ

రచన

హ. సన్

[illegible]

2

[illegible]

త్వరగా కోయడానికి సున్నితపు పనితనానికి



కార్బొరండం యూనివర్సల్ స్టాండింగ్ బెల్ట్ వాడుతున్నట్టి

కార్బొరండమ్ యూనివర్సల్

పై పూతగల అబ్రేజివ్స్

కొయ్య, లోహము, తోలు, ప్లాస్టిక్ మొదలగు పరిక్రమలయందు త్వరగా కోసే ఉద్యమాలలో పై పూతగల కార్బొరండమ్ యూనివర్సల్ అబ్రేజివ్ బెల్టులు ఒడుదుడుకులు లేకుండా విశిష్టమైన పని సున్నితాన్ని కలిగిస్తాయి.

ట్రేడ్ మార్క్

ఫ్లింట్ (సాండ్), గార్నెట్, ఎమరీ, అలోక్సైట్ సిలికాన్ కార్బైడ్, కాగితపు & గుడ్డ చుట్టలు, బెల్టులు, డిస్కులు, రీమ్ స్టాక్ వగైరా.

కార్బొరండమ్ యూనివర్సల్ లిమిటెడ్

ఆఫీసు "స్పెన్సర్ హౌస్" 106, ఆర్మీనియన్ వీధి, మద్రాసు-1

టెలిఫోను: 2941 (4 లైన్లు) టెలిగ్రాములు: CUMI

కారానా: తిరువత్తియూరు

మద్రాసు హైదరాబాద్, ఆంధ్రా, ట్రావెన్‌కూరు-కొచ్చిన్, & మైసూరు రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూటర్లు,

మెసర్స్ ఆర్. సుబ్బరామన్ & కో. లిమిటెడ్

11/12 సెకండ్ లైన్ బీచ్, మద్రాసు-1



ఈ నవీనమైన టూత్‌పేస్టుతో

పిల్లల పళ్లను కాపాడండి

మీ పిల్లల పళ్లు అమూల్యమైనవి మీరు తప్పక వాటికి ప్రత్యేకమైన శ్రద్ధతీసుకోవాలని అనుకుంటారు! అందువల్లనే మీరు ఆక్టివ్ క్లోరోఫిల్‌గల 'కోలినోస్' వాడాలి— ఈ నవీనమైన టూత్‌పేస్టుయొక్క సుదుగు దంతకిరీటాన్ని కలిగించే క్రిములను తొలగించును. మరియు మీ దుగుర్లను గట్టిగా, ఆరోగ్యవంతముగ ఉంచులో సహాయపడును.

దాని పిప్పర్‌మెంట్‌వంటి రుచి, క్రొత్త ఆకుపచ్చని రంగులంటే పిల్లలకు ఇష్టము. 'కోలినోస్'తో ఎంతో ఎక్కువ పొదుపు అగునని మీరు తెలుసుకుంటారు ఒక పాడి బ్రష్ మీద అర అంగుళమే చాలు.

ఆక్టివ్ క్లోరోఫిల్‌గల ఆకుపచ్చని 'కోలినోస్' వాడుట వలన గ్రహించి మీ డబ్బుకి అత్యధిక విలువను పొందండి!



GK. 1172

ఆరోగ్యమే సౌఖ్యమునకు కీలకము

నవరత్నములలో యిమిడియున్న వ్యాధి నివారక గుణములు, వైద్యముల అజేయ శక్తి మున్నగు విధానములను కనిపెట్టుటయే ఆయుర్వేద శాస్త్రమునందలి గొప్ప విశేషము.

కవిరాజ్ పండిత్ దుర్గాదత్ శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రసిద్ధి గాంచిన

నవరత్న కల్ప

వజ్రములు, కెంపులు మొదలైన నవరత్నముల చూర్ణము సమర్పించియున్నారు.

ఇది విషసంబంధమైనది కాదు ఏమాత్రం అపాయము చేయదు. అన్ని ఋతువులలోను అందరూ, సేవించవచ్చును.

నరముల బలహీనత, క్షీణసంబంధమైన జబ్బులు, లోపకాలు, క్షయ, పిత్తల, మూలవ్యాధి, ఉబ్బసం, ఇంకను అనేక చిన్న పెద్ద జబ్బు లన్నిటికి ఇది రామబాణము.

మిగిలిన వివరములకు వ్రాయండి:

NAVRATNA KALPA PHARMACY,
Jullundur City. (India).
Grams: Navratna.

ప్రకటన

నా తల్లి సంలా సీతమ్మ (తెలుపు)కు మధుమేహ ఒక వేల దివాల నుండి ఖత్ రెడ్డి పోయింది. తన పేరట వాకుంపేట, బొమ్మూరు, నోరంపూడి గ్రామాల తాలూకా సుమారు 6–50 సెంట్ల భూమి పలము. అవి అంతరం గల భూమి నాకు సంక్రమించవలెను. వారంరోజులనుండి భూములను తన యిష్టం వచ్చినవారికి వ్రాసానని "కావలసినవారి పిల్ల సొమ్ము పుచ్చుకొన్నట్లు తనిఖాలు ప్రోమోట్లు వ్రాసానని అంటూ చేస్తున్నది. మతి భ్రమ్ట రాలైన ఆమె వ్రాసే ఆస్తి సంక్రమణ దస్తావేజులుకాని, తనఖాలుకాని, ప్రోమోట్లుగాని చెల్లవనవన్నీ, ఆమె ఆస్తినిగాని, నమ్మగాని ఏ విధంగాను బైంధు చేయవన్నీ ఇందుమూలంగా తెలియపరుచుచున్నాను.

తాడేపల్లి అమ్మన్నవాలు, పాకుంపేటు.

ఆంధ్ర అటవీశాఖ

వేలం నోటీసు

సుమారు 20,000 ఘనాలు టేకు, మద్ది, శీకాయ వగైరా జాతుల కర్ర 3–2–56 తేదీ వగలు 11 గంటలకు గవర్నమెంటు టింబరు డిపో రాజమండ్రిలో బహిరంగంగా వేలం వేయబడును. వేలం షరతులకు "డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు, గోదావరి అప్పరు డివిజను, రాజమండ్రి" అని వ్రాయవలయును.

యస్. శేషగిరి రావు,
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు.

హైవేసు డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

విశాఖపట్నం హైవేస్ డివిజనల్ ఇంజనీయరు వారి ఆఫీసులో 1956–57 వ సంవత్సరములో జరుగవలసిన గవర్నమెంటు, మరియు జిల్లా బోర్డు రోడ్లు మెయింటెనెన్సు పనులకు 24–2–56 వ తేది మధ్యాహ్నం 2 గంటల వరకు డిపార్టుమెంటు ఫారములో సీలువేసిన టెండర్లు తీసుకొనబడును.

టెండరు ఫారములు ఒక్కొక్క దానికి రూ. 5–1–3 చొప్పున (సేల్సుటాక్సుతో సహా) చెల్లించి ఇంజనీయరువారి ఆఫీసులో 14–2–56 తేది నుండి 23–2–56 వ తేది వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

పనుల వివరములు, వాటికి కట్టవలసిన ధరావత్తు సొమ్ములు, ఈ ఆఫీసులోను, సబ్ డివిజను మరియు సెక్షను ఆఫీసులలోను జాబితాలను చూచుకొనవచ్చును.

టెండర్లు ఆ దినమునే 2 గంటల 30 నిముషములకు తెరువబడును.

డి. నారాయణరాజు,
డివిజనల్ ఇంజనీయరు, విశాఖపట్టణము.

గంధి: 'AZEEZBEED' ఫోను: 222
ఎల్లప్పుడు 1900 సం॥ నుంచి ప్రసిద్ధి చెందిన మా 4 గుణముల బ్రాండు నీడీలు - పిగారులనే వాడండి.

1940 ట్రేడ్ మార్కు చట్టం ప్రకారం ట్రేడ్ మార్కు రిజిస్టరయినది.
నెం. 153024
తయారుచేయువారు:
కె. అబ్దుల్ అజీజ్ సాహెబ్ & సన్స్
నెల్లూరు (N. A.)

డిసెంబరునాటికి పూర్తి అయిన హీరాకుడ్ ప్రాజెక్టు నిర్మాణం

చిత్తూరుకు ఇరిగేషన్ పనులు

(౧౨ వ పేజీ తరువాయి)

[illegible] ప్రభుత్వపు రేటు చెయాలి. [illegible] చెరువులకు నీరు రాక, వాటి నుండి [illegible] పెట్టిన ఖర్చు వృథాకాకుండాను.

వాటి చెరువులు పెద్దవి. [illegible] చెరువులు నీరు లేక, వాటి [illegible] తెలకోతో వాటిలో [illegible] నీరు నిలవలేక అవకాశం లేదు. అలా కాక చెరువు [illegible] భూములు [illegible] రైతులు వ్యవసాయం [illegible] ప్రభుత్వం తమవిగా [illegible] చెరువులను [illegible] భూములు లేకుండా వున్నవి. అట్టి చెరువులకు ఇరిగేషన్ పెట్టించడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేయాలి.

చెరువులకు, కాలువలకు మరమ్మత్తులుగాను ఎస్టిమేట్లు తయారయినప్పుడే అని చక్కటి నాబర్డ్ వాటి ప్రభుత్వం మరమ్మత్తు చేయడానికి వీలు లేకపోతున్నది. చాల చోట్ల రైతులు తమ దగ్గరవుండు పాకులను [illegible] తమ్ముకొంటున్నట్లు ప్రభుత్వానికి [illegible] ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకోవడానికి పెట్టిన ప్రపోజల్ వల్ల చాల ఆలస్యమై పోతున్నది. కాబట్టి యీ ప్రపోజలును మార్చాలి.

ఈలాంటి సాంకేతిక ఆడ్డంకులు నిన్నే వున్నందువల్ల ఎస్టిమేట్లు తయారయినప్పుడే అవి శాంక్షన్ కావడం చాల కష్టమై పోతున్నది. అందువల్ల ప్రభుత్వం ఇలాటి సమస్యల్ని ముందుగా పరిష్కరించవలసి వుంటుంది.

ఏటికాలవలో గ్రుడ్డు తగిలి నీరు సరిగా రావటం లేదు. ఏటి గట్టులు తగ్గిపోయి, కాలువలు ఎత్తులో వుండిపోవడం వల్ల ఈ చిక్కు కలుగుతున్నది. నూటికి తొంభై కాలువల కెత్తులో ఈ స్థితి వున్నది. అందువల్ల ఏటికి నీరు వచ్చే విధంగా ఏటికి కలుపలు కట్టడానికి లేక డ్రెయినింగ్ వాల్సు కట్టడానికి ప్రభుత్వం పూనుకోవాలి.

ప్రస్తుతం కశం కాలువలు పూడిపోయివున్నవి. వీటి మరమ్మత్తుకు బుల్‌డోజర్లు ఉపయోగించడం మంచిది. అందువల్ల ఖర్చు చాల తగ్గుతుంది. తుంబ జమీనులో ఈ కశం కాలువలు ఎక్కువగా వున్నవి. అవన్నీ చాల అధ్వాన్న స్థితిలో వున్నవి. వాటిని వెంటనే మరమ్మత్తు చేయాలి.

కొన్ని చెరువులను, వాటి నానుకొని వున్న మడుగులతోను, ఒడ్డుతోను కలిపి వేయాలి. గుండ్లపల్లి చెరువు క్రింద 200 ఎకరాల మీద సాగవుతున్నది. ఈ కొత్త రెడ్డిచెరువు చాలవరకు పూడిపోయింది. దాని క్రిందనే ఒక ఒడ్డు వున్నది. ఆ చెరువును, ఒడ్డును కలిపితే దానివల్ల ఎక్కువ ప్రయోజన ముంటుంది.

రైల్వారీ ప్రాంతాలలో క్రొత్తగా తెగిన చెరువులకు త్వరగా మరమ్మత్తు జరగడం లేదు. అందువల్ల బావులలో కూడ నీరు లేకపోవడమేగాక వెల్లున వచ్చినప్పుడల్లా వేసినపైర్లు మెట్టవేసి పోతున్నవి. ఎలిరెడ్డి చెరువు తెగిపోయి ఒకటిన్నర సంవత్సరమయినా అది యింకా మరమ్మత్తు కాలేదు. తత్లాటి చెరువుల విషయంలో ప్రభుత్వం నిమ్మాత్రం జాగు చేయరాదు.

చెరువులు, కాలువలు, కొన్ని నెలలే పారుతూ వుంటవి. వర్షం సరిగా లేకపోతే పొలాలకు నీరు చాలకపోతుంది. అలాటి సమయాలలో పైర్లు ఎండిపోతూ వుంటవి. అలా కాకుండా వుండాలంటే చెరువు గర్భాలలోగాని, కాలువల ప్రక్కనగాని సొంత దాయకమైన బావులు త్రవ్వినట్లయితే రైతులు ఆబావుల నుండి భూములు సాగు చేసుకోడానికి వీలుంటుంది. లేక రైతుల కనుమతినిస్తే వారే త్రవ్వుకుంటారు.

ఈ నియోజకవర్గంలో వేలకొలది బావులున్నవి. వీటిలో ప్రధానమైనవి కల్లూట బావులు. కోనేరు బావులు. కోనేళ్ల బావులు సెలయేళ్ల దారుల్లో వున్నవి. వీటిలో క్రింద యిసుక వస్తుంది. పైన నీరు పడుతుంది. నీరు తగ్గకుండా వస్తుంది. కరువు వస్తే పూర్తిగా యెండిపోతూ వుంటవి. కల్లూట బావుల్లో యింత హెచ్చుగావూట వుండకపోయినా కరువు వచ్చినప్పటికి లోతు చేస్తున్న కొద్దీ నీరు వుంటుంది.

పైనున్న చెరువులలో నీరుంటే క్రిందవున్న బావులలో నీ రుంటుంది. లేకుంటే నీటి మట్టం బాగుగా తగ్గిపోతుంది. అందువల్ల బావులకు పైభాగాన జలధారాలు వుండడం అత్యవసరం. అందువల్లనే పెద్దలు అచ్చటచ్చటా చిన్న కుంటలు వేసి వుంచారు. నీటి క్రింద సాగు కాకపోయినా నీటి వల్ల బావులలో నీరు సమృద్ధిగా వుంటుంది. కాని యీలాటి కుంట లెన్నో రిజిస్టరు కాబడలేదు. కనుక మరమ్మత్తు చేయబడడం లేదు. ఇవి చాల అవసరం. అంతే కాక యీ విధమైన నిర్మాణాలు నీరాడ ఉపయోగపడుతవి. ఇదొక విధమైన 'కాంటర్ బండింగ్' లాంటిది. యివి భూ సారాన్ని రక్షించడానికి కాక, నీటిని సంరక్షించేదానికి నూడ ఉపయోగపడుతుంటవి. కాబట్టి నీటి వెంటనే రిజిస్టరు చేయించి మరమ్మత్తు చేయించాలి. పట్టిచెట్లు పెరిగితే అవుల ద్వారా నీటిని నిర్మించాలి.

ముఖ్యంగా అడవులలో వున్న నీటి వనరులు బాగుగా అభివృద్ధి చేయాలి. అలా చేస్తే క్రింద నున్న జలాధారాలలో నీరు సమృద్ధిగా వుంటుంది. నీటి అభివృద్ధికై ద్వితీయ-తృతీయ ప్రణాళికలో నిమ్మాత్రం డబ్బు ప్రత్యేకించక పోవడం విచారకరం.

ఉదాహరణకు చెప్పాలంటే తిరుమలలో పద్మసరస్సు అడవిలో అధ్వాన్న దశలో వున్నది. దానిని మరమ్మత్తు చేయడానికి 20 వేల రూపాయలు అవుతుంది. అది నాలుగు నాలుగు [illegible] పశువులు తాగడానికి కాక, తిరుమలలో, తిరుపతిలో మొదలైన గ్రామాలలో వున్న బావులలో నీరు సమృద్ధిగా వుండడానికి కూడా ఉపయోగ

"పురి మూడేళ్లలో చైనాలో విప్లవం పూర్తి కాగలదు"

—చెయిర్మన్ మావో సేటుంగ్ ప్రకటన

లండన్, జనవరి 28—

యావత్తు చైనాలో సోషలిస్టు విప్లవం మూడేళ్లలో పూర్తి కాగలదని చైనీస్ రిపబ్లిక్ అధ్యక్షుడు మావో సెటుంగ్ నేడు అన్నారని న్యూచైనా న్యూస్ ఏజన్సీ నేడు ప్రకటించింది.

సుప్రీమ్ స్టేట్ సమావేశంలో నేడు ప్రసంగించిన మావో, పోలీస్ విప్లవసాధనకు చైనా అనుసరిస్తున్న పద్ధతి శాంతియుతమైన దన్న సంగతిని నర్దేశించినవారు కమ్యూనిస్టు పార్టీలోను, దేశంలోనూ పెక్కుమంది కలరని అయితే గత వేసవినుంచి గ్రామీణ ప్రాంతాలలో సహకారోద్యమం వ్యాప్తితోను సగరాలలో కొన్ని నెలలుగా సోషలిస్టు పద్ధతులవల్ల సమస్యలు హెచ్చుకలం మూలంగాను ఆ సందేహం చాలామటుకు తొలగిపోయిందని మావో సెటుంగ్ అన్నాడు.

చైనా కొత్త ద్వాదశవర్ష ప్రణాళిక

చైనాలోని రైతు సంఘాలలో సూచించిన 85 సంఘాలకు సహకారోత్పత్తి సంఘాలను ఏర్పాటు చెయ్యడానికి చైనా కొత్త ద్వాదశ పంచవర్ష ప్రణాళిక ముసాయిదా ఏర్పరచబడిన న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

నిన్నటి సుప్రీం స్టేట్ సమావేశంలో ఈ ప్రణాళిక పూర్తి ముసాయిదా ఏర్పరచబడిన మొదటి కథ నాటక రంగంలో పేరుపొందినదనీ, పాత్రికేయులు అభిప్రాయాలను ప్రేమిల్ మొదటి తేదీనాటికి సేకరించే దమ్మిత్తం వాటికి తగ్గ సవరణలు అందజేసినట్లయితే గలదని మావో న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలియచున్నది.

లార్డ్ హెలాంతో శ్రీమతి విజయలక్ష్మి చర్చలు

లండన్, జనవరి 28—బ్రిటన్ లో ఇండియా హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న సాయంకాలం బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల జాతీయమంత్రి లార్డ్ హోంను కలుసుకొని ఆయనతో ఒక గంటసేపు చర్చలు జరిపింది.

క్రిందటి ఆదివారంనాడు బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ సెల్విన్ లాయిడ్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ను కలుసుకొని ఆమెతో ఒక గంటసేపు చర్చలు జరిపారు.

శ్రీమతి విజయలక్ష్మి తన ప్రధానత్వంలో సంప్రతింపులకై ఫిబ్రవరి రెండవ తేదీని ఇక్కడి నుంచి ఇండియాకు బయలుదేరి వెడుతున్నది.

ఆసియా ఖనిజ సంపద

వాణిజ్య, పరిశ్రమల ఉపసంఘ సమావేశంలో ఇండియా తీర్మానానికి ఆమోదం

బెంగుళూరు, జనవరి 27—

ఆసియా, దూరప్రాచ్య దేశాలలోని ఖనిజ సంపదలను సత్వరంగా అభివృద్ధి చెయ్యడం అవసరమని సూచిస్తూ ఇండియా ప్రతిపాదించిన తీర్మానాన్ని దానిలో కొంత మార్పు చెయ్యబడిన పిమ్మట ఆసియా, దూరప్రాచ్యాల ఆర్థిక సంఘానికి చెందిన వాణిజ్య, పరిశ్రమల ఉపసంఘం నేటి సమావేశంలో ఆమోదించింది.

ఆసియా, దూరప్రాచ్య దేశాలలో ఖనిజ సంపదల అభివృద్ధికి జరిగిన వృద్ధిపై ఆర్థిక సంఘ కార్యదర్శి రెండురోజులక్రితం చేసిన సమీక్షనుగూర్చి తనఅభిప్రాయాన్ని తెలుపుతూ ఇండియా ప్రతిపాదించిన తీర్మానం ప్రతినిధులు వెలువరించిన అభిప్రాయాల దృష్ట్యా అవసరమైన మార్పు లేదైనా చెయ్యబడడానికి అయిన రాజ్యాల ఉమతి మూలకి. బుధవారంనాడు అందజేయబడింది.

పశ్చిమ యూరప్, రష్యాలలో వర్యటించి వచ్చిన నిపుణుల నివేదికను పరిశీలించవలసినదిగా ఖనిజ సంపదల అభివృద్ధి సాధనకు కోరుమనవచ్చిన సందర్భాలనికి కార్యక్రమాన్ని నిర్ణయించే సందర్భంలో కార్యదర్శి చేసిన సిఫారసులను ఫిబ్రవరి రెండవ తేదీనుంచి జరిగే సమావేశాలలో ఆర్థిక సంఘం జాగ్రత్తగా పరిశీలించవలెనని ఇండియా తన తీర్మానంలో పేర్కొన్నది.

ఖనిజ సంపదల అభివృద్ధి విషయంలో చిరకాలాను భవంకల దేశాలు తమ అనుభవాన్ని, సహకారాన్ని, యితోడికంగా ఆసియా, దూరప్రాచ్య దేశాలకు 'యివ్వాలని' ఇండియా సూచించగా 'యింకా కొనసాగించాలని' ఇండియా తీర్మానంలో చిన్న మార్పు చెయ్యబడింది.

చిన్న పరిశ్రమల అభివృద్ధికి, చేతివృత్తుల మార్కెటింగ్‌కు ఆర్థిక సంఘం ప్రాధాన్యమివ్వాలని, సాధ్యమైనంత ఎక్కువగా వీటి విషయంలో లోగట్టా ఆయా దేశాలకు తెలియజేస్తూ వుండాలని సూచించే ఇండోనేసియా తీర్మానాన్నికూడా ఉపసంఘం ఆమోదించింది.

ఆసియా, దూరప్రాచ్యాలలోని కొన్ని దేశాలలో విపరీతంగా వ్యాపించి వున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కుటీర పరిశ్రమలను, చిన్నపరిశ్రమలను అభివృద్ధిచేసే విషయం యోచించాలని ఇండియా ప్రతినిధి శ్రీ ఎస్. సి. కొవిల్వార్ అన్నారు.

చిన్నపరిశ్రమల విషయమై లంకలో గల పరిస్థితిని సర్ ఎడ్విన్ విజయరత్న వివరించారు.

చిన్నపరిశ్రమల అభివృద్ధి విషయంలో జపాన్ పద్ధతులను అనుసరించడం ప్రయోజనకరం కావచ్చునని జపానీస్ ప్రతినిధి మిస్టర్ కోయషిరో ఆసాకి సూచించాడు.

ఆసియా ప్రాంతంలోని దేశాలలో చిన్న పరిశ్రమల అభివృద్ధికి అమెరికా తనవంతు సహాయం చేస్తున్నదని అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

జనాభా ఎక్కువగాగల గ్రామీణ ప్రాంతాలలో చిన్నపరిశ్రమల అభివృద్ధికి తాము శక్తికొలది సహాయం చెయ్యగలమని బ్రిటిష్ ప్రతినిధి డాక్టర్ ఎం. జి. మన్‌మోహన్ అన్నాడు.

పంచవర్షప్రణాళిక ప్రదర్శనం

ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘ సమావేశాల సందర్భంగా ఇండియాప్రభుత్వ ఏర్పాటుచేసిన పంచవర్షప్రణాళిక ప్రదర్శనకు మైసూరుప్రభుత్వం హోం మంత్రి శ్రీ హెచ్. సిద్ధవీరప్ప నేడు ప్రారంభోత్సవం జరిపారు.

తొలి పంచవర్ష ప్రణాళికలో ఇండియా సాధించినవిజయాలను, ద్వితీయ ప్రణాళికలో సాధించగోయుచున్న విజయాలను ప్రభుత్వం మూలద్వారా ఈ ప్రదర్శనలో వివరించే ఏర్పాటు చేసింది.

జలవిద్యుత్ రంగాలలో భాక్రానంగల్ ప్రాజెక్టు దామోదర్‌లోయ ప్రాజెక్టు, హిరాకుడ్ రిజర్వాయర్ స్కీమ్, పారిశ్రామిక రంగంలో సింధ్రి ఎరువుల ఫ్యాక్టరీ, హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్, ఇండియన్ టెలిఫోన్, బ్రోలీ పెట్రోలీ పరిశుద్ధ కర్మాగారం మున్నగు వాటిని మోనాలు ప్రదర్శించబడ్డాయి.

దక్షిణాఫ్రికా రక్షణకు బ్రిటిష్ బలాలు

రక్షణ మంత్రి ఎరాస్మస్ ప్రకటన

కేప్‌టౌన్, జనవరి 28—దక్షిణాఫ్రికా రక్షణపై పొయిద బలాలను సమకూర్చడానికి బ్రిటన్ ఒప్పుకున్నదని దక్షిణాఫ్రికా ప్రభుత్వ రక్షణ మంత్రి మిస్టర్ ఫ్రాంకోయిస్ ఎరాస్మస్ నేడు అన్నాడు

గత జూన్‌లో బ్రిటిష్ ప్రభుత్వంతో తాను చేసుకొన్న కొన్ని ఒడంబడికల పరిణామంగానే ఈ ఏర్పాటు కుదిరిందని ఆయన అన్నాడు.

దక్షిణాఫ్రికా సహా ఆఫ్రికా రక్షణకు, మధ్య ప్రాచ్యరక్షణకు సాయుధ బలాలను పంపడం బ్రిటన్ తన విధానంగా పెట్టుకోవాలని ఈ ఒడంబడికలు సూచిస్తున్నవనీ, తన శక్తియుక్తులను దేశం సరిహద్దులకు సాధ్యమైనంత దూరంలో ఆపే పెట్టడానికి వీలుగా కొన్ని సేనలను సమకూర్చడం దక్షిణాఫ్రికా అభిప్రాయమనీ కూడా ఆయన అన్నాడు.

రష్యా, అమెరికాలకు నిరాక్రమణ ఒడంబడిక

—యార్షల్ బుల్గానిన్ ప్రతిపాదన

వాషింగ్టన్, జనవరి 27—

తమ సాయుధబలాలను ఒకరిపై ఒకరు ప్రయోగించుకోనబోమని అంగీకరిస్తూ రష్యా, అమెరికాలు ఒక నిరాక్రమణ ఒడంబడిక చేసుకోవాలని సోవియెట్ ప్రధాని మార్షల్ బుల్గానిన్ ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు తాను వ్రాసిన లేఖలో ప్రతిపాదించాడు.

ఈ పత్రకం వల్ల యిక్కడి పాశ్చాత్య రాజ్యాల రాయబారులు సుముఖత్వం వెలిబుచ్చలేదు.

వాషింగ్టన్‌లోని సోవియెట్ రాయబారి ద్వారా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు మార్షల్ బుల్గానిన్ లేఖను అందజేయడాన్ని సోమవారంనాడు బ్రిటిష్ ప్రధాని సర్ ఆంథోనీ ఈడెన్‌కు, ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌కు మధ్య సంభాషణలు ప్రారంభం కానుండగా బ్రిటన్, అమెరికాలను ఏలరీయడానికి చేసిన కుయుక్తంగా చెప్పవచ్చునని ఈ రాయబారవర్గాలలో కొందరు అన్నారు.

మార్షల్ బుల్గానిన్ లేఖలోని అంశాలు అధికారపూర్వకంగా వెల్లడింపబడలేదు. వాటిపై వ్యాఖ్యానించడానికి వైట్ హౌస్ నిరాకరించింది.

"ఇంతకుముందు ఈ విషయంలో చెప్పినదానికంటె నేను కొత్తగా చెప్పవలసింది ఏమీ లేదు" అని వైట్ హౌస్ ప్రతినిధి మిస్టర్ జేమ్స్ హాగర్టీ అన్నాడు.

బుధవారంనాడు ఆయనను ఈవిషయాన్ని గురించే పత్రికా ప్రతినిధులు ప్రశ్నించగా, మార్షల్ బుల్గానిన్ లేఖ స్నేహపూర్వకమైన కోరికలతో వున్నదని, ప్రముఖ శాంతిస్థాపనను తాను చేసిన సూచనలను పరిశీలించవలసిందిగా ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్‌ను సోవియెట్ ప్రధాని కోరాడని మిస్టర్ హాగర్టీ అన్నాడు. ఈ లేఖ విషయమై ప్రెంచి విదేశాంగ కార్యాలయాలకి తెలియజేయబడినట్లు వెలువడిన వార్తలను గురించి వ్యాఖ్యానించడానికికూడా ఆయన నిరాకరించాడు.

ప్రెసిడెంట్ ఐసెన్‌హోవర్ తన సమాధానంలో ఈ ప్రతిపాదనను పూర్తిగా అంగీకరించడానికి గాని, తిరస్కరించడానికిగాని ఆయన కాళం లేని విధంగానే అది చెయ్యబడినదని 'న్యూయార్క్ టైమ్స్' అన్నది.

కాశ్మీర్ సమస్యపై ప్రధానుల చర్చ

పాకిస్తాన్ హైకమిషనర్ సూచన

న్యూఢిల్లీ, జనవరి 27—ఇండియాలో పాకిస్తాన్ హైకమిషనర్ మిస్టర్ గజ్నవర్ ఆరీఫ్ నేటి ఉదయం ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూతో 50 నిముషాలపాటు సంభాషించాడు.

కాశ్మీర్ సమస్యపై చర్చలు సరియైన పద్ధతిలో జరిపించవలసినదని మిస్టర్ ఆరీఫ్ ఈ సమావేశంలో కోరినట్లు అనుకొంటున్నారు.

దీనికి ప్రధాని పండిట్ నెహ్రూ ఏమి జవాబిచ్చినదీ తెలియరాలేదు. గత రెండు వారాలలోను విద్యామంత్రి మౌలానా ఆజాద్‌తో సాగిస్తూవచ్చిన సమావేశాలకు పరిణామంగానే పండిట్ నెహ్రూతో గజ్నవర్ ఆరీఫ్ సమావేశం జరిగినట్లు విదితమౌతున్నది.

జకార్తా, జనవరి 24—ఇండోనేసియా, హాలెండుల ఛాయ సంబంధాలు గురించి [illegible] వారి [illegible] ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్న ఇండోనేసియా ప్రతినిధి మహారాజ సమావేశంలో మాత్రమే పాల్గొని ఆ మీదట వెళ్లిపోవడానికి ఇండోనేసియా ప్రభుత్వం ఉత్తరువు చేసిందని [illegible] 'న్యూయార్క్ టైమ్స్' అన్నది.

వ్యాసపుష్పం

గురు గీతా సారము

గురుగీతా సారము అను శ్రీ దత్తాత్రేయావతార మాహాత్మ్యము. శ్రీ శ్రీపాద శ్రీవల్లభుని శ్రీ నృసింహసరస్వతిస్వామి మహాత్మ్యాన్ని భాషలో రచించిన గురు చరిత్రకు శ్రీ మల్లా వీరరాఘవసోమయాజులుగారి అనువాద మిది.

సిద్ధముని, నామధారక సంవాదం రూపంలో పెక్కు దివ్య క్షేత్రముల మాహాత్మ్యం. ప్రతిమాహాత్మ్యం కథా రూపంలో, మధురమైన శైలిలో వివరించబడ్డది. 1/8 డెమ్మీసైజు. 360 పేజీలు వెల అయిదు రూపాయలు; ప్రకాశకులు చందా నారాయణశ్రేష్ఠి బుక్ సెల్లర్ అండ్ పబ్లిషర్" జనరల్ బజార్, సికింద్రాబాద్ (దక్కన్).

నా ఉత్తరదేశ యాత్ర

శ్రీ భట్టిప్రోలు బాలత్రిపురసుందరరావు గారు రచించినది.

సింహాచలం నుంచి పూరి, భువనేశ్వర్, కలకత్తా, గయ, కాశీ, అయోధ్య, బదరీనారాయణాది ఉత్తరదేశ క్షేత్రాలను సందర్శించిన రచయిత సర్వజనానుభవాల కథనమిది. చక్కని కథనశైలి కౌతుక జనకంగా వున్నది. యాత్రాసక్తులైనవారికి సహాయకరమైన సూచనలు కూడా కలవు. అమూల్యం వలయువారు భట్టిప్రోలు బాలత్రిపురసుందరరావు, మార్కేరు, పశ్చిమ గోదావరి జిల్లాకు వ్రాయవలెను.

"ఫ్యూచర్ ఆఫ్ ది కోహినూర్"

మొగల్ చక్రవర్తుల సింహాసనాల నలంకరించి, ప్రపంచ ప్రసిద్ధిపొందిన భారతదేశపు వజ్రం "కోహినూర్" యిప్పుడు బ్రిటిష్ రాణి ఎలిజబెత్ కిరీటాన్ని అలంకరిస్తున్న సంగతి జగద్విదితం.

ఆ వజ్రం యిక్కడనుంచి ఇంగ్లండుకు గానిపోబడ్డది. తొలి స్వరూపంలో వుంచక తిరిగి మలచబడ్డది.

దుష్టగ్రహ పీడ పరిహరించుకోవడానికి రాంతులుగా చెప్పబడిన మణిధారణ, జప, హోమాది, కర్మకాండదృష్ట్యా, 'కోహినూర్' బ్రిటన్ చేర్చబడ్డ సంవత్సరాన్నిబట్టి విక్టోరియా, ఎలిజబెత్ రాణుల జాతకాలనుబట్టి-సుప్రసిద్ధ ఆంధ్ర జ్యోతిష విద్యాకోవిదులు ప్రొఫెసర్ శ్రీ కె. ఎస్. స్వామి సంఖ్యాశాస్త్రంలోను, జ్యోతిషంలోను తనకు గల అపార పాండిత్యానుభవాలతో 'కోహినూర్ భావిని గురించి ఇంగ్లీష్ భాషలో చేసిన గొప్ప సమీక్ష యిది. జ్యోతిషశాస్త్రంపట్ల జిజ్ఞాస కలవారు తప్పక పరిశీలించదగ్గది. ప్రతి 1/8 సైజు, వెల ఒక రూపాయి. ప్రచురించినది కాళహస్తి తమ్మారావు అండ్ సన్స్ సంస్కృతాంధ్ర బుక్‌డిపో; రాజమండ్రి.

కృత్రిమ ఉపగ్రహం

ఆకాశంలోనికి పంపడానికి అమెరికా సన్నాహాలు

వాషింగ్టన్, జనవరి 26—భూమి చుట్టూ చంద్రునివలె ప్రదక్షిణం చేయగల కృత్రిమ ఉపగ్రహాన్ని సృష్టించడానికి తోడ్పడే శాస్త్ర సిద్ధాంతాలకు సంబంధించిన లెక్కలు వగైరా అన్నింటిని అమెరికాలో ప్రభుత్వం, ప్రయివేటు శాస్త్రజ్ఞులుకూడా దాదాపు పూర్తి చేశారని, ఇక వాటిని ఆచరణలో పెట్టడం ఒక్కటే తరవాయి అని నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

1957 లోనే ఇట్టి కృత్రిమ ఉపగ్రహాన్ని ఆకాశంలోనికి పంపడానికి అవసరమైన గట్టి ప్లాట్‌ఫారమ్‌ను ఫ్లారిడాలో రియోస్‌ఫోర్డ్ కాంట్రాక్టుతో నిర్మించడానికి అమెరికన్ నౌకాశాఖ ఇంజనీర్లు తగు ఏర్పాటులు చేస్తున్నారు.

రష్యాకూడా ఒక ఏడాదిలోపల ఆకాశంలోనికి ఇట్టి కృత్రిమ ఉపగ్రహాలను పంపడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

పంచవర్షప్రణాళిక

అసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘ సమావేశాల సందర్భంగా ఇండియాప్రభుత్వ ఏర్పాటుచేసిన పంచవర్షప్రణాళిక ప్రదర్శనకు

ఫైనాన్స్ కమిషన్‌కు కొత్త చెయిర్మన్—శ్రీ సంతానం నియామకం

(మన ప్రత్యేక ప్రతినిధి) న్యూఢిల్లీ, జనవరి 27—

కొత్తగా నియమింపబడనున్న ఫైనాన్సు కమిషన్ చెయిర్మన్‌గా ఇటీవలి వరకు వింధ్యప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నరుగా పనిచేసిన శ్రీ కె. సంతానంగారి నియామకానికి ఇండియా ప్రెసిడెంట్ సమ్మతించినట్లు నేడు ప్రకటన జరిగింది.

ఈ కమిషన్‌లో మిగిలిన సభ్యులపేర్ల నిర్ణయం ప్రస్తుతం ఇండియా ప్రభుత్వ పరిశీలనలో వుంది. త్వరలోనే ఈ కమిషన్ సభ్యులందరి నియామకం జరిగిపోగలదని తలంచబడుతున్నదికూడా.

ఈలోగా, ఈ కమిషన్‌కు కావలసిన వివరాల సేకరణకు, కమిషన్ సెక్రటేరియట్ ఏర్పాటుకు సంబంధించిన సన్నాహాలు మొదలైనవి నిర్వహించడానికి, ఆర్థికశాఖలో కార్యదర్శిగావున్న శ్రీ యం. ఎ. రంగాచారిగారిని ప్రభుత్వం ప్రత్యేకంగా నియమించింది. శ్రీ నియోగి అధ్యక్షతను నియమించబడిన మొదటి ఫైనాన్సు కమిషన్‌లో సభ్యుడుగాను, కార్యదర్శిగాను, శ్రీ రంగాచారిగారు పని చేసిన సంగతి పాఠకులకు విదితమే.

శ్రీ సంతానం అధ్యక్షతను నియమింపబడే కమిషన్‌లో పనిచేయడానికి ఉపకరిస్తున్న సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం ప్రకటించే తేదీ ఉజ్జాలో సింగ్ పేరు ఈ సంబంధంలో వినవస్తున్నదికూడా.

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

(హెడ్డాఫీసు: మద్రాసు)

ప్రకటన

ఇపుడు నం. 7-ఏ, బ్రాడ్వే యందున్న మా ఎస్ప్లనేడ్ (మద్రాసు) బ్రాంచి, రాజా అన్నామలై మన్‌రం-బర్మాషెల్ హౌస్ మధ్య ఎస్ప్లనేడ్‌లో నిర్మింపబడిన దక్షిణ భారత వాణిజ్యమండలి వారి ఎక్కువ విశాలము, అనుకూలముగా నున్న నూతన భవనములలోని క్రింది భాగములోనికి 30–1–56 నుంచి మార్చబడును. మా ఖాతాదారులు, ప్రజలు తమ లావాదేవీలు 30–1–56 సోమవారం నుంచి మా ఎస్ప్లనేడ్ బ్రాంచి క్రొత్త అడ్రెసువద్ద

చిన్నకథ

(గత ఆదివారం సంచిక తరువాయి)

ఇంతలో పొయ్యిమీద కాగిపోతున్న పాల గిన్నె జ్ఞాపకానికి రాగానే రామసుబ్బమ్మగారు దడదడా లోపలికి వెళ్లింది. భారతి మెల్లగా తలెత్తి అటూ చూచింది. లోపలికి తల్లి పోతూ వుండటం అటూ గమనించింది. చంద్రాన్ని ఇప్పుడు ఏదో విధంగా కొంచెం మాటాడించాలి. తమసుమా మేదలకుండాపుంటే చంద్రం ఇంతటితోనరిపెట్టకోడు. తెల్లవారి అందరికీచెబుతాడు.వాళ్లంతా చంద్రాన్ని తుంకనవేస్తే తనుసహించగలదా? చప్పున అన్నది!

"డబ్బు పోగొట్టుకున్నాక ఏదు కిట్లా చెప్పుకుంటారు?...వలుగురికీ హేళనగా వుండదూ?"

చంద్రం ఏదో ఆలోచిస్తున్నవాడల్లా ఉలిక్కి పడ్డాడు. తిరిగి చూచాడు. తనతో మాట్లాడింది భారతే? జరిగిన విషయమంతా ఆమెతో వివరంగాచెప్పుకుంటే బావుంటుం దనుకున్నాడు. కానీ భారతి ఈ చిక్కుమాట అసలే కావలిగా నుండి లేచిలోపలికివెళ్లింది. మాట్లాడిన ఆ ఒక్క మాటా కూడా ఆమె చంద్రంవంక చూస్తూ కాదు—వున్నకింకోకి చూస్తూ అన్నది.

ఇలా చంద్రం రోజూ ఏదో వంకరపనులు చేస్తూ వుంటం, భారతి మంచిలక్షణాలు చేయబోవటంలోనే రోజులు వాళ్లను తప్పుకుపోతూ కాచుకుని తిరుగుతున్నయ్. ఏదో తన చాయగారి సొత్తంతా ముగిసిపోతూన్నట్టుగా భారతి చంద్రాన్ని జరిగే ప్రతి ఎగతాళికీ ముందుండి అడుకుంటానికి ప్రయత్నించడం చివరి కామె గొంతుకే పురిపెట్టింది. వాళ్లిద్దరి ఐక్యత దినదినమూ పెరిగిపోతున్న జాతితో కూడిన ఆదరణ కడానటికి పెద్దు పెరిగిపోతు కొండలా పెరిగింది. కోరలలో కొరకడానికి సమయం వెదుకుతుంది.

భారతి అప్పుడప్పుడు తన్ను తాను ప్రశ్నించుకునేది. చంద్రం చేసే షోకిలా దుస్తులమీద కానీ, అతని అందం మీద కానీ భారతికి ఏ నాడూ కోరిక కలిగినూడాలని బుద్ధి వెయలేదు. ఇంట్లో చంద్రానికి తండ్రికీ ప్రవంగకుళ్తూ, ఏదైనా వాగ్వివాదం జరుగుతూ వుండటం కద్దు. అందులో చంద్రం పరిధామయ్యగారిని ఓడించడం కూడా జరుగుతుండేది. పరిధామయ్యగారు చంద్రం తెలివితేటలను గురించి తనలోనూ, తన తల్లితోనూ ఎన్నో సార్లు చెబుతుండేవారు. అయినా అటువంటి సమయం కూడా భారతి కనీసంగా తన మనస్సులో కూడా చంద్రాన్ని మెచ్చుకునేది కాదు.

నిజానికి చంద్రంమీద భారతికి ఏనాడూ ఏ విధమైన ధ్యాస వున్నదికాదు; ఆతనితో మాట్లాడాలని వుబలాటపడ్డదీ కాదు. కానీ యిరుగు పొరుగమ్మలూ, ఇంట్లోవాళ్లూ చంద్రాన్ని ఏ మాత్రం పరిహాసించినా భారతి హృదయం ఎందుకో కుమిలిపోతుంది. పొగలోవున్నట్టే వూపిరి తిరగనట్టుగా వుంటుంది. తొట్టతొలుత అందరతోపాటు భారతి నవ్వుతున్నదైనా, రోజులు జరిగేకొద్దీ అది పూర్తిగా మారిపోతూంది. ఇప్పుడిప్పుడు భారతి ఎందుకో అలువంటి సమయాల్లో దగ్గర వుండకుండా మెలగం తప్పించి వెళ్లిపోతూంది. చంద్రంమీది మాటలు సహించలేక ఉయ్యు డామె బైట వుంటే యింట్లోకి బైటకీ తారుకుంటుంది. చంద్రం యింకా వాళ్లదగ్గరే కూర్చుని సమ్మోహంకొంటూంటే భారతి అతనివైపు చురకచురా చూచేది. పిలుపూరుకుని ముఖంమీద కొట్టినట్టుగా చంద్రాన్ని దుర్భాషలాడేది."పొరుషంగా బ్రతకలేవూ?" అని చీవెన్నుకూడా-పడ్డింపేది. అనటానికి అప్పటి అవకాశంలో ఆసేనా ఆ తరువాత రోజువరకు చంద్రాన్ని చూడలేక సిగ్గుతో తప్పుకుపోయేది.

ఇటువంటి అజ్ఞాతపు పరాధీన భావ్యత ఏనాడైతే భారతి తన నెత్తిమీద వేసుకుందో ఆనాటినుండే ఆమెను ఏదో దుష్టశక్తి కాచుకుని తిరుగుతోంది. అది సమయంకోసం, స్థలంకోసం కాచుకుని వుంది. కారణం తెలియని చంద్రం మీది జాలితో భారతి నిత్యమూ తనవెడేది.

ఒంటరిగా వున్నప్పుడు చాలా తడవలు భారతి తనలో తాను ప్రశ్నలు వేసుకుంది. కాని ఆమె తనలో పెరిగిపోతున్న జాలికీ, ఆవలివైపున ఏముందో తెలుసుకోలేక పోయింది—వెదికి పట్టుకోలేక పోయింది.

హాలం దొర్లిపోతున్నకొద్దీ భారతి అంతరాత్మ మాట్లాడటం మానుకుంది. ఏయిట్లాంటిమాట భారతి ఏనాడైనా అంటుకొస్తే చిన్నగా మూలిగి వూరుకునేది. నానాటికీ భారతి ప్రాణయింలోకి సాగనున్నట్టు ఏకాటి శక్తిని అది ఎదిరించి నిలువలేక పోయింది. నిస్సి పెరిగి సూలాలబడింది.

ఇప్పుడు భారతి చంద్రం ఇక్కడ లయ్యారు. చంద్రం భారతి చెప్పిన్నట్లల్లా నడుచుకుంటాడు. భారతి చంద్రం నడుపు సంధ్యల మీది ఇతివరకు లేని పరి కొత్త జాగ్రత్తలు తీసుకోసాగింది. ప్రత్యేకమైన శ్రద్ధ కట్టుబాట్లతో భారతి ఈనాడు. చంద్రం పుష్కలమైన భవితవ్యానికి నాంది వాక్యం పాడుతోంది. భక్తితో, భయంతో చంద్రం సర్వవేళా భారతి ఆన జవదాటి పోలేదు. ప్రేమ పరిభాషతో భారతి చంద్రాన్ని పెంచుకుంటోంది.

అర్ధరాత్రి ఎరకు చంద్రం దిష్టితో వున్నకింకు ముందు కూచుంటాడు. పాలు నోటికి ఎర్చిం

రచన

హసన్

దాక ఎల్లచేస్తాడు. పరీక్షల సమయాల్లో చంద్రం పొద్దుపోయేవరకూ చదివి పడుకుంటే భారతి వేకువనే చంద్రాన్ని నిద్ర లేపుతుంది. మత్తుగా చంద్రం అప్పుడు దప్పుడు భారతిని విముక్తునేవాడు. భారతి ఎప్పుడూ చంద్రాన్ని కళ్లతో సమాధానపరిచేది.

ఇంటర్‌మీడియట్ సంవత్సరాది పరీక్షలలో చంద్రం బాగా అప్పర్చి చేశాడు. పరీక్షలు ఇంకా వెల రోజులు వుండగానే చంద్రానికి తప్పనిసరిగా క్లాసు వస్తుందన్నారు మాస్టర్లు. దాంతో కాలేజీ కుర్రాళ్ళు చంద్రం దగ్గరికి రోజూ రావడం 'ఇంపార్టెంట్స్' అడుగుతూ వుండడం జరుగుతుండేది. అది మాని పరిధామయ్య చాలా సంతోషించాడు. నాన్న అమ్మ ఆనందం మాని భారతి తనలో తాను చాలా గర్వపడేది. తన చంద్రానికి వచ్చిన గొప్ప మని ఆమె నేలమీద నిలువలేకపోయింది. కానీ హృదయంలో భారతికి మధ్య మధ్య ఏదో గాలమై తగులుతూంది. తనకూ చంద్రానికీ వున్న సంబంధం యింకా అమ్మకూ నాన్నకూ తెలియదుగదు. అది తెలిస్తే? ఆ మీదట భారతి యింకా ఆలోచించలేకపోయింది.

ఒక రోజు మధ్యాహ్నం ఒంటిగంట మీదట భోజనం ముగించుకుని రామసుబ్బమ్మగారు భజనకాలేపానికి రంగనాయకులపేటకు వెళ్లింది. పరిధామయ్యగారు ఆ వేళకు రెండు రోజులు ముందు చుట్టాల మార్గాన ఏదోవూరికి వెళ్లారు. ఇంక యింట్లో మిగిలిందల్లా భారతి, చంద్రం. రామసుబ్బమ్మగారు భజనకు వెళ్లేప్పుడు భారతినీ కూడా తనతో పోదాం రమ్మంది. కానీ భారతి నవ్వుతూ అమ్మతో యేదో అనభోయేప్పటికి రామసుబ్బమ్మగారు చప్పున కూతురి నోరు మూసేసింది. చేపుడి భక్తి మీద భారతి ఏదో 'కామెంటు' చెయ్యబోతూంటే రామసుబ్బమ్మగారు సహించలేక ఆపని చేసింది. భగవంతుణ్ణి ఏమైనా అంటే కళ్ళు తక్షణం పోతాయని ఆమె ఉద్దేశ్యం. అదీగాక భారతికి యిలాంటివాటి మీద బొత్తిగా నమ్మకం లేదని ఆమెకు బాగా తెలుసు. చదువున్న పిల్లలకంతా దేవుడంటే ఎగతాళి రామసుబ్బమ్మగారు అనుకుంటుండేది. కాని భారతి యీ ఎత్తు ఎందుకు వేసిందో పాపమా పిచ్చి తల్లికి తెలియదు!

రామసుబ్బమ్మగారు వెళ్లిన అయిదు నిమిషాల కల్లా భారతి తల దువ్వుకొంటం చాలించి మెల్లగా చంద్రం గది ముందు కొచ్చి నిలబడింది. చంద్రం పడుకున్న గది ఆ యింటిలోనే పోలుకు దక్షిణ భాగంలో వుంది. భారతి గది ముందు నించునే ఓ రెండు నిమిషాలు తటపటాయించింది. గదిలో నుంచి మెల్లగా వస్తున్న నిశ్వాసలు ఆమెకు బాగా వినిపిస్తున్నయి. అయినా చంద్రం నిద్రలో వుండటం ఆమె నమ్మలేకపోయింది. కొంచెంవాడు

చెలుకుపంట శాస్త్రజ్ఞుల అంతర్జాతీయ సదస్సు ఢిల్లీలో జరిగినప్పుడు చెలుకునాణ్యాన్నిబట్టి ధర వుండవలెనన్న విషయమై జరిగిన గోష్ఠికి సర్దార్ లాల్‌సింగ్ అధ్యక్షత వహించారు

భారతి

చంద్రం ఎప్పుడూ భారతిని చూస్తే యిలాగే బిగదీసుకుని ఏడుస్తుంటాడు. నిద్రపోతున్నట్టుగా నటించి భారతివేత బ్రతిమలాడించుకుంటాడు. భారతికి చంద్రంచేత తను సాగదీయించుకోవాలనుకుంటుంది. తమ్ముగా ముందు ఏడి చంద్రాన్ని సలకరించడమంటే ఆమెకు చాలా సిగ్గుగా వుంది. ఎదుటివాళ్ల ప్రాణేయతలో కలిగే ఎక్కిళ్ళ సంతోషం పొందాలని భారతి చాలా పులలాడుతుంటుంది. కానీ చంద్రం ఎప్పుడూ భారతి కా అవకాశం యివ్వడు కాదు. అత నామెకన్నా ముందుగానే సాగిదుకోటానికి పూనిక పెట్టుకుంటాడు. భారతి కీ విషయంలో అప్పుడప్పుడూ చంద్రం మీద విపరీత కోపం పుట్టుకొస్తుంది.

భారతి అలాగే గది ముందు ఎక్కువ కాలం నిలబడలేక పోయింది. కారణం—వున్న సమయం చాలా కొద్ది. అమ్మ భజనకు వెళ్లింది. తొందరగా తిరిగి రావప్పు. అయినకి ఆ నిరీక్షణం ఎంతోసేపు నుంచున్నా చంద్రం స్వయంగా వచ్చి పలుకరించేది లేదు. ఆ ఆశ ఎలాగూ లేదు కాబట్టి ఇక నాళ్ళే జాప్యం పనికిరాదు. భారతి మెల్లగా తలుపులు నెట్టుకుని గదిలో కొచ్చింది.

చంద్రం వెల్లలకలా పరుపుమీద పడుకుని గాఢమైన నిద్రలో మునిగివున్నాడు. భారతి గదిలో కొచ్చాకే తలుపులు రెండూ మూసేసింది. చంద్రం పడుకున్న పేము మంచంచానికి ఎక్కగా వచ్చి నుంచుంది. కళ్లెత్తి పడుకున్న చంద్రాన్ని చూస్తున్న భారతికి, ఆ వేళ చంద్రం చాలా కొత్తగా కనుపించాడు. నిమ్మళంగా వూపిరి పీలుస్తూ పడుతున్న చంద్రం ముఖంమీద ప్రశాంతత ఆమెను గిలిగింతలు పెట్టింది. జుట్టు రేగి నుదురు మీద వురుగారాలు పడుతున్నయ్యి. మధ్య మధ్య అక్కడక్కడా ఎగుట బిందువులు ముత్యాల మాదిరి మెరవడం చూచింది భారతి. కళ్లు సన్నకాలుగా క్రిందికి వంగి తన దృష్టి నుండి చంద్రం పక్కదిన్నాన్ని రప్పిస్తున్నయ్.

భారతి అక్కడే ఒక్క నిమిషం నిలబడి, తలెత్తి కప్పు వంక చూస్తూ గట్టిగా ఒక నిశ్వాసం విడిచింది. అప్పుడా నిశ్వాసంలోనే భారత ఏదో కుల దేవతకు నమస్కారం చెప్పుకోబోయింది. చంద్రం తన కోపిధనం చాలావరకు సరిచయస్తుడే. మనసిప్పి తనతో బలాసగా మాట్లాడుతాడు. అయినా అతని గదిలోకి వంటిపాటుగా వచ్చింది భారతి. బైట ఏమి చప్పుడైనా భారతి ఇప్పుడు అదిరిపడి బయటకు వస్తుంది. స్వేచ్ఛగా, సంతోషంతో చంద్రం గదిలోకి రాగల అదృష్టం తనకు ఏనాడైనా వుందా? భారతి గుండెలు దడ దడ కొట్టుకొంటున్నయ్య.

భారత చంద్రం పక్కమీద పక్కబాగా ఒదిగి కూచుంది. కూచుని రెండు నిమిషాలు భారతి అలాగే చంద్రం ముఖంలోకి చూస్తూ మౌనంగా వుండిపోయింది. శాంతమైన చంద్రం నిర్వికారపు మొహం చూచి భారతి తనలో తనే ఓమారు చిరునవ్వు నవ్వుకుంది. మెల్లగా తన కుడిచేయిని చంద్రం నుదురుమీద వేసి చిందరగా పడుతున్న ముంగురుల్ని సిమురుతూ కూచుంది భారత.

చంద్రం కళ్లు తెరచి చూచేటప్పటికి భారతి ఒక్కసారిగా చంద్రం ముఖంలోకి జాలిగా చూచి లజ్జతో కళ్లు దించుకుంది. చంద్రం మందహాసం చేస్తూ భారతిని దగ్గరగా తీసుకున్నాడు. భారతి మెల్లగా పక్కమీదకు జరిగింది.

సరిగా యిదే సమయానికి రామసుబ్బమ్మగారు లోపలి కొచ్చింది. ఇందాక భారత చంద్రం గది లోపలికి వచ్చే ముందు ఎందుకైనా మంచిదని ముందుపక్క తలుపు గొళ్ళెం పెట్టుకుంది. రామసుబ్బమ్మగారు సరాసరి లోపలి కొచ్చి చూచే సరికల్లా ముందు తలుపు మూసి వుంది. అందుకని ఆమె దొడ్డి తిరిగి వంటింటి తలుపు దగ్గరకు వెళ్లబోయింది. మధ్యాహ్నంపూట భారత రోజూ వంటగదిలో వాడవేసుకుని పడుకునే అలవాటు. ఆ జ్ఞాపకాన ఆమెగారు దొడ్డి వాకిలివైపు వెళ్లతూండగా ఎడమవైపు కిటికీ వద్ద నున్నగా మాటలు వినిపించినయ్య. రామసుబ్బమ్మ కటుక్కున ఆగి చెవులు దోరగిలాపెట్టి మాటలన్నీ విన్నది. చంద్రానికి ప్రత్యేకించబడిన ఆ గదిలో మాటలు వినరాంగానే రామసుబ్బమ్మ ఏకితురాలైంది. ఆమె ఏదో అనుమానంగా లోపలికి తొంగి చూచింది. తన కూతురు భారతి—తన యింట్లో చంద్రం... ఆమె కళ్లు బజార్లు కమ్మినయ్యి.

ఇలా రామసుబ్బమ్మగారు నిలబడి వొణుకుతూ వుండగానే పక్కింటి అనసూయమ్మగారి దొడ్లో దొంగలు బద్దారని గోల వినబడ్డది. ఆమెగారు భజన కాలక్షేపానికి వెళ్లి వచ్చేసరికి దొడ్లో భారి దగ్గర చెంబు ఏదో కొట్టుకుపోయారు. ఆ గోల కావడంతోనే భారత ప్రక్కమీద తుళ్లిపడి లేచింది. కిటికీ పక్కగా రావడంతోనే తల్లి గోడవైపుగా తల వంచుకు వెళ్లతూ వుండడం భారతి చూచింది. భారతి తలుపు నెట్టుకు గబగబా బైటకు నడిచింది.

రామసుబ్బమ్మగారు మెల్లగా వంటింటిలో కొచ్చింది. వాకిటి వరకూ నడిచి అక్కడి నిలబడింది. ఆమెకు తల తిరిగిపోతూంది. భారం తా చెంత గారాబంగా పెంచింది! ముద్దు ముద్దులు తిరడానికి కూతురిది తా చెంత ఏనుపు వచ్చింది! ఆ గారాబమూ, స్నేహపు చలుగున భారత ఇన్నాళ్ళు ఈ పాపాన్ని పెంచుకుంటలుందా? చంద్రం ఏదువు సంధ్యల మీద భారతి తీసుకుంటున్న శ్రద్ధ యీ మాదిరి పరిణామం చెందిందా? రామసుబ్బమ్మ అలాగే ఆలోచిస్తూ చాలాసేపు నిలుచుండిపోయింది.

భజన కాలక్షేపానికి రామసుబ్బమ్మగారు రంగనాయకులపేట వెళ్లి ఆరగంట సేపే అయింది. రామసుబ్బమ్మ భజనకని వెళ్లిన ఆ యింట్లో అత్తా కోడళ్ళు తగాదా పెట్టుకుని ఆ రోజు భజన కాలక్షేపం వాయిగా చేసుకున్నారు. అందుకని రామసుబ్బమ్మ తిరిగి వచ్చేసారు మామూలుగా యింటి మొహం పట్టింది. ఇంత దూరమూ వచ్చాక ఎక్కడికెళ్ళినా మనస్సులాపుండక వోటల్లో ఎంతో ఆశగా నడిచి వెళ్లిన ఆమెకు చాలా నిరుత్సాహం కలిగింది. ఆమెగారు తిన్నగా కాళ్లీడ్చుకుంటూ ఇంటికొచ్చేసరికి ఈ ఉపద్రవం జరిగింది.

రామసుబ్బమ్మగారు మెల్లగా ముందుబోల్లో కొచ్చింది. అక్కడ భారతి ప్రాంతం మెట్టె ముందు నిలబడి మెట్టెలోకి చూస్తోంది. మెట్టెలోని గుడ్డ లస్తి తిరగ తిప్పుతోంది.

రామసుబ్బమ్మగారు వగ్గరివుకు వచ్చి నుంచోగానే భారతి ఒక్క నిమిషం నలిగిపోయింది. మెడకాలు నిలబడినతల్లి ఆకారానికి పెరుగుతూన్నట్టుయిబాబా పులు చాచి తమ్ము కబళించబోతున్నట్టుగా భారతి భయపడిపోయింది. తల వంచుకుని తల్లి వైపు చూడలేక కళ్ళు కిందికి దింపుకుంది.

"భారతీ!" అన్నది రామసుబ్బమ్మ మెల్లగా.

భారతి పులికిస్పడింది. వంటిమీద ఆమెకు కొన్ని వందల కొరడాలు మోదినట్టుగా తోచినై. భారతి అట్లాగే తలవంచుకుని మౌనంగా నిలబడిపోయింది.

రామసుబ్బమ్మ కూతురుతో మాట్లాడటానికి చాలాసేపు వెనుగులాడింది. ఉద్విగ్నంలో గొంతు బొంగురుపోయింది. భారతిని ఇప్పుడు ఏమని పలుకరించాలి? అంతా ముగిసిపోయింతరువాత ఇక నిప్పుడు ఏమని నీతి గరపాలి? రామసుబ్బమ్మ ఒక్క నిమిషం తటపటాయించింది.

"చదువుకున్నది, తెలివి గలది అనుకున్నందుకు యింతనని చేశావా తల్లీ! నీ మూలంగా ఇన్నాళ్లుకు మన కుటుంబం రెచ్చుకెక్కవలసి వచ్చిందా? ...కలిగినివారి బిడ్డమ్మా చంద్రం. వాళ్ల అయిశ్వర్యానికి ఆశపడి లాభం లేదమ్మా! మనలాంటి వాళ్లు వాళ్ల కళ్లముందు దీపంలకుమల్లె కనిపిస్తారు తల్లీ!" అన్నది. తల్లి ఈ మాటలు అంటున్నంత సేపూ భారతి ఏదో భయంతో నిరీక్షిస్తూంది. రామసుబ్బమ్మ నోటినుండి ఎట్లా ప్రతి మాటా భారతికి వాడైన బాణాలమాదిరి గుచ్చుకుంటున్నయ్య.

భారతి నెమ్మదిగా తల ఎత్తి తల్లి ముఖంలోకి చూచింది. అలాగే రెప్పవేయకుండా భారతి కొన్ని ఘడియలు తల్లిగారి ముఖంలోకి చూస్తూ నుంచుంది. ఆమె కళ్లు వెర్రి చూపులు చూచినయ్యి. భయం బాధ మిశ్రితమైన ఆ చూపులు చూచి రామసుబ్బమ్మ కంగారెత్తింది. విస్మయంగా చూస్తున్న భారతి కళ్లల్లో నీళ్లు తిరిగినయ్యి.

రామసుబ్బమ్మ యిక కూతుర్ను పలకరించలేక పోయింది. ఇంతవరకూ ఆవేదన మరుగున పడి వున్న మాతృ ప్రేమ ఆమెలో ఇప్పుడు తల ఎత్తి నుంచుంది. కొండంత పెరిగిన ఆమెలో క్రోధం మంచులా కరగిపోతోంది. కూతురు నేరం చేసింది. సహించలేని తప్పిదమే చేసింది. అయినా యిప్పు డంతా చే జారిపోయింది. ఇంకిప్పు డెవరైనా చేసేదేమీ లేదు. నా కూతురు తప్పుకు లోకమంతాదూరంగా నెట్టినా; కన్నతల్లికి నాకు తప్పుతుందా? తోలి గట్టి భిక్ష మెత్తయినా బిడ్డను బ్రతికించుకోలేనూ? రామసుబ్బమ్మ గారిలోమాతృస్థానం ఆకాశానికిపెరిగి నుంచుంది. అర్థమైన ఆమె హృదయం చేతులు చూచి కూతుర్ని కావిలించుకుంది.

భారతి అలాగే తల వంచుకుని నిలబడిపోయింది. రామసుబ్బమ్మ తిరిగి భారతి నేమీ పలుకరించలేదు. అసలే గాయమై వున్న భారతి హృదయానికి కారం చల్లలేక పోయింది. వంచుకుని ఆమె నెమ్మదిగా ముందు హాల్లో కెళ్లిపోయింది.

ఆ రాత్రి భారతి రామసుబ్బమ్మ ఇద్దరూ వంటలో పడుకున్నారు. ఎక్కడ ఎక్కడనే మంచాలు వేసుకుని దేరో దానిమీద పడుకున్నారు. భారతి పడుకున్న మంచానికి పక్కగా లాంతరు వేల్లాడుతోంది. వత్తి తగ్గించిపెట్టిన లాంతరు కిటికీలోంచి ఎచ్చే గాలికి అల్లల్లాడుతోంది. భారతి దానివంక చూస్తూ పడుకుని ఏదో ఆలోచిస్తోంది.

తల్లి తనతో అన్నమాట నిజం. చంద్రం కలిగినవారి యింటి బిడ్డ. తనతో ఎన్ని ప్రేమగా మాటలు చంద్రం చేసినా అవన్నీ యిప్పుడు అమ్మ చెప్పిన తీరుమీద నమ్మదగినవిగా కనబడ్డం లేదు. వాళ్ల కుటుంబ స్థితిని తలుచుకుంటే నాకు చంద్రం యిచ్చిన వాగ్దానాలన్నీ భయంగా వున్నాయి. కాలేజీ శలువులు కూడా యిచ్చేశారు. ఇక రేపో ఎప్పుడో చంద్రం వూరికి వెళ్లిపోతాడు. ఆ మీదట నా గతేం కావాలి? భారతి ఆపైన ఏమీ ఆలోచించలేకపోయింది. ఇన్నాళ్ల బట్టి ఈ రహస్యం జరుగుతున్నా; భారతికీ యిలాంటి ఆపదను ఎప్పుడూ కలగనే లేదు. చంద్రం మీద భారతికి ఏనాడూ ఆగ్రహమ్మకం లేదు. కానీ యిదాక ఆదంతా తారుమారైంది. అమ్మ మాటలు విన్నప్పటినుండి భారతిలో కల్లోలం లేచింది. భద్రంమీద మాటా మాటికి మనస్సు కీడునే పెంచుతూంది.

రెండు గంటలప్పుడు చంద్రం మెల్లగా పిది వాకిలి తెరచి నుంచున్నాడు. చీకటిలో పాడుగ్గా వున్న నీడను చూచి భారత చంద్రాన్ని గుర్తించింది. ఆమె ఎక్కమీద పడుకునే చంద్రం గడవలో నుంచోనుండటం గమనించింది.

చిన్నాన్నా రామసుబ్బమ్మగారు తమ్ము గమనించిందని తెలుసుకోగానే చంద్రం భయంతో ఎక్కడికో పారిపోయాడు. ఆ హడావుడి సవడం ఎంతసేపటికీ తగ్గలేదు. ఆ హడావుడి సవడం ఎంతసేపటికీ తగ్గలేదు. ఆ హడావుడి సవడం ఎంతసేపటికీ తగ్గలేదు. ఇంతకు సమయానికి సరిగా పూరంలో దిమ్మ తిరిగి పోయింది. ఇంత దూరమూ వచ్చి మనుష్యులాపుండక వోటల్లో మనుష్యులా బాగా అతనికి అగుపిస్తున్నారు. అందులో ఒక మంచం మీద పొడుగ్గా దుప్పటి కప్పుకోనుండి ఆమెగారే రామసుబ్బమ్మ. చంద్రం నిదానంగా పరీక్షతో చూచాడు. ఆమె ఏమీ కదిలినట్టుగాలేదు. రామసుబ్బమ్మ గాఢమైన నిద్రలో వుందని చంద్రం గట్టిగా నిర్ధారించుకున్నాడు. తలవంచుకుని గబ గబ గదిలోకి వెళ్లిపోయాడు.

భారతి మంచంమీద పడుకునే చంద్రం వీధి వాకిలితెరవడం, వాకిట్లో తటపటాయించి నేరుగా లోపలికి వెళ్ళటం గమనిస్తూవుంది. కళ్లు తెరిచి చూస్తున్నదల్లా చంద్రం వంచలోకి రాంగానే కళ్ళు గప్పున మూసేసుకుంది. ఆపలే చంద్రం భయంగా వున్నాడు. తను గనక మెళకువతో వున్నట్టు చూస్తే మళ్ళీ వెనక్కు తిరిగి పోతాడు.

చంద్రం వంచలో తలుపులు నెట్టుకుని సరాసరి తన గదిలోకి వెళ్ళాడు. మధ్యాహ్నం పరచిపెట్టిన పరుపు మంచం మీద అలాగే వుంది. చంద్రం గదిలోకివెళ్ళి మంచంమీద వొత్తిగిలాడు. రెక్కల తలుపులు రెండూ ఓరగా వేసుకున్నాడు.

చంద్రం గదిలోకొచ్చిన రెండు నిమిషాలకల్లా భారతి పక్కమీద మెల్లగా లేచి కూచుంది. పక్కకు తిరిగి భారతి తల్లి మంచం మీదకు చూచింది. గాలికి వూగుతున్న లాంతరు వెలుగులో రామసుబ్బమ్మగారు వెల్లకిల్లా పడుకొనుండటం భారతి చూచింది. నుఖ నిద్రలో వున్న తల్లి ముఖం మీద ప్రశాంతాన్ని భారతి ఆర్జే ఎక్కువసేపు చూడలేక పోయింది.

భారతి చిన్నగా పక్కమీద నుండి పైకి లేచి నుంచుంది. పైకి లేచినప్పుడు మంచం చేసిన కీచు శబ్దం విని ఆమె గుండెలు దడ దడా కొట్టుకున్నాయి. తల్లి మేలుకుంటుందేనో వని భారతి ఒక్క క్షణం నిరీక్షతో చూచింది. కానీ రామసుబ్బమ్మ అప్పుడా సమయంలో ఏదో దివ్య లోకంలో విహారం చేస్తుంది.

భారతి చంద్రం గదిముందు కొచ్చి ఒక్క క్షణం నుంచుంది. గదిలో పడుకున్న చంద్రం గది బైట చప్పుడు విని ఎవరో మనిషి వచ్చారని గ్రహించాడు. భయంతో చంద్రం తత్తరపడి వాకిలివంక చూచాడు. ఎవరు? భారతేనా? అతను సాహసించి తలుపుతీసి చూడలేక పోయాడు. రామసుబ్బమ్మ కాదు కదా?

ఇలా చంద్రం ఇరుకులో వుండగానే భారతి తలుపులు తీసుకొని లోపలికొచ్చింది. ఎదురుగా దేవతై వున్నన్న భారతిని అతడు విస్మాంగా చూస్తూ పడుకున్నాడు. రెప్పవాల్చకుండా తన వైపు చూస్తున్న చంద్రాన్ని చూచి భారతి కూడా కొంచెం కంగారు పడింది.

భారతి దగ్గరకు రాంగానే చంద్రం పక్కమీద లేచి కూచున్నాడు. భారతిని కూచోమని సైగ చేశాడు. భారతి ఏమీ మాట్లాడకుండా చంద్రం పక్కనే మౌనంగా కూచుంది.

పక్కను కూచున్న భారతివంక చంద్రం ఆ కొద్ది నేపులోనూ తాలాసాల్చుచూచాడు. ఎల్లలు కున్నలు కున్నలుగా చంద్రం చూపుల్లో తాండవ మాడుతున్నయ్. నోరు విప్పి పలకరించడానికి చంద్రం ఎంతో ప్రయత్నించాడు. కానీ అతని గొంతు ఎండిపోయి మాటలు పెగిలి రావడం లేదు.

భారతి తలవంచుకునేచంద్రాన్నిగమనిస్తూంది. చంద్రం నోరు తెరచి మాట్లాడలేక పోవడం మాదా ఆమె ప్రత్యేకంగా గమనించింది. ఇక నిప్పుడు ఆలస్యం పనికిరాదు. తల్లి ఇంతకు ముందుగానే నిద్రలోకి జారుంది. జాగా చప్పుడు పట్టింపో లేదో తెలియదు. ఆమె గనక లేచి పక్కమీదకి వస్తే ఈ తెర వాలిపోతుంది. ఆ పైన వున్నదంతా చీకటవుతుంది. ఈ ఒక్క రాత్రే గడిచిపోతే చంద్రం తప్పకుండా వూరికి వెళ్లిపోయాగామౌతాడు. ఆ పై జన్మంతా ఆడవీ—కొండలా పెరిగిపోతాయి.

భారతి తల ఎత్తి చంద్రం వంక చూసింది చంద్రమూ అప్రయత్నంగానే భారతి ముఖంలోకి చూశాడు. ఇద్దరూ అలాగే ఒక్క క్షణం నిర్జీవమైనగా ఒకర్నొకరు చూచుకొంటూ వున్నారు. ఇద్దరి కళ్ళూ ప్రశ్నలు వేస్తున్నాయి. కొంచెం సేపు గడిచాక మళ్ళీ భారతి చంద్రం వైపు చూచింది. కానీ ఏ ఒక్కరూ కూడా మాట్లాడలేకపోయారు.

భారతి అలాగే ఎక్కువసేపు కూర్చోలేక పోయింది. నెమ్మదిగా తలవంచుకుని అన్నది: "మీరుమ్మలను ఒక్క మాట అడగాలని వచ్చాను. నా కింక కడుపారి మీ సమాధానం మీదే ఆశ వుంది. మీరు నా కిచ్చిన బాసలన్నీ చెల్లిస్తానని ఇప్పుడోసారి మాట ఇస్తారా?" అని అడిగింది భారతి.

చంద్రం బిత్తరపోయి భారతి ముఖంలోకి చూస్తూ వుండిపోయాడు. అతను ఏమీ చప్పుడు జవాబుగా మాట్లాడలేదు. భారతి వేసిన ప్రశ్నకు అతను ఏమని సమాధానం యివ్వగలడు? భారతికి అన్యాయం చేయాలని అతనికి ఏమైనా వుందా? భారతి దిక్కులేదై తేలాలు నట్టుకుపోతే తను సుఖంగా కాలం గడుపకలుగుతాడా? తనకి అలాంటి దుర్బుద్ధి ఏనాడూ లేదు. కానీ ఈనాడు భారతి ఇన్ని ఎదుకు శంకించింది. తాను ఏనాడూ ఆమెకు బాస చేసినా ఆనందంగా రెప్పలు వాల్చి చిరునవ్వు నవ్వేదే? ఇప్పు డిలా తప్ప శంకించడానికి కారణం? ఏమైనా కానీ భారతిని తనదాన్నిగా జేసుకోవాలి. అందుకు ఎన్ని అడ్డంకులైనా రానీ!

చంద్రం పక్కకు తిరిగి భారతి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. ఇద్దరిచేతులూ ఒణుకుతూ వున్నయ్.

"భారతీ! నా మీద నీకు నమ్మకం లేదూ? ఇన్ని రోజుల్లో ఎప్పుడూ శంకించనిదానివి ఇప్పుడిలా ఎందుకు అనుకుంటున్నావు? ఏది ఏమైనా సరే నిన్ను తప్ప కుండా పెళ్ళి చేసుకుంటాను. అందుకు మా అమ్మ నాన్న కాదు మరి ఎంత మందైనా నేను జంకేదిలేదు. ఇది కేవలం నా ప్రమాణమే కాదు. నా హృదయమే చూపిస్తున్నా వనుకో"... అని, చంద్రం భారతి గడ్డం కిందికి చెయ్యి పోనిచ్చి తల పైకెత్తాడు. భారతికి కళ్ళు చుట్టూరా నీళ్ళు తిరుగాడుతున్నయ్. చంద్రం ఆమె కళ్ళలోకి నేరుగా చూశాడు. భారతి అలాగే చంద్రం ముఖంలోకి చూస్తూ వుండిపోయింది.

"నేను రేపు వుదయానికి వూరికి వెళ్తాను. వెళ్ళి వెంటనే తప్పకుండా పెళ్ళి జాయపత్రి మీ పాళ్ళకు వుత్తరం వ్రాయిస్తాను." అన్నాడు చంద్రం కొంచెం తాళి.

"భారతి ఒక చిరునవ్వు నవ్వు మళ్ళీ ఎన్నాళ్ళకో గాని నేను చూడలేను." అన్నాడు. భారతి వింటూ వుండేగాని ఏమీ మాట్లాడ లేదు. అంత బాధలోనూ ఆమెకు చంద్ర మందు నవ్వడం బహు సరదాగా వుంటుంది. భారతి ప్రయత్నం చేసి కొంచెం నవ్వబోయింది. కానీ అందు కామె ఆశక్తురాలైంది.

ఇలా భారతి వెనుగుబాటులో వుండగానే బైట వంచలో రామసుబ్బమ్మగారు నిద్రలో పొరబోయి దగ్గింది. తల్లి దగ్గు వినబడంగానే భారతి తత్తరపడి బైట కొచ్చింది. వాకిలి వరకూ వచ్చి భారతి వెనక్కు తిరిగి చంద్రం వైపుకు చూచింది. గబగబా తల వంచుకుని భారతి వంచలో కొచ్చింది. అప్పుడే పుదయిస్తున్న చంద్రుడు ఎర్రగా గుడ్లెర్రజేసి ఆమెవంక చూచాడు.

3

భగవంతుడు రోజూ చుకాణం పెట్టుకు కూచుంటాడట. రకరకాల బుట్టలూ—వాటి నిండా కష్టాలూ తోడుకొని కూచుంటాడు. వాటి నన్నింటినీ ఆయన ఖర్చుపెట్టయ్యాలి. అవి ఖర్చు పడి పోకపోతే ఆయనకు పొట్ట నిండదు. అందుకని ఆయనగారు

మెడ అమ్మకము

తెనాలి, మారీసుపేట, గోవిందరాజుల వారి వీధి.

నెం. 24 లో ఇల్లు అమ్మకమునకు సిద్ధముగా యున్నది. 15 × 15 విస్తీర్ణపు అరుగుల మేడ యిల్లు బాగా గదులుతో 680 చదరపు గజములు ఎలక్ట్రిసిటీ యున్నది. పంపు యున్నది

నలయువారు: కె వి సామయ్యర్ గారి వద్దనుఇంటివద్దనే కలియవచ్చును

గ్యారంటీ పలుములసిద్ధు సులభ వెలలో భవిష్యత్తులు

హెచ్. ఆర్. స. వారి

గుర్తుబిళ్ళలు (ఎంబ్రాయిడరీ వస్త్రాలపై) భవిష్యము

ఎవి యొకటికి 0-6-0 మాత్రమే. వ్యాపారస్థులకు యోగ్యమైన 20% కమీషన్లు ఇవ్వబడును. కలయువారు క్రింది అడ్రెసుకు వ్రాయవలెను

H. R. చంద్రశేఖరసెటి & సన్స్ బుక్ సెల్లర్సు, బ్రాహ్మణ వీధి, బళ్ళారి.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

కృష్ణాజిల్లా, బందరు తాలూకాలో 20 ఎకరాల భూమి అమ్మబడును వివరములకు: నాకు నెం 207, కేరాఫ్ "ఆంధ్రప్రభ", మద్రాసు-2.

కావలెను

నమ్మకము, సమర్థత కలిగి బాధ్యత వహించుగల ఏజంట్లు కమీషనుపై రిజర్వు స్టాంపు అర్థర్లు బుక్కు చేయుటకు కావలెను. అవసరమైన రిజర్వ్ స్టాంపు సర్క్యులర్, గుడియాత్తం.

మా సిల్కు అండ్ కాటన్ జంపకానాలకు విల్లరిగా అర్థర్లు సంపాదించే నిమిత్తం సమర్థులైన ఏజంట్లు కావలెను. వివరములకు దిగువ అడ్రెస్సుకు వ్రాసి తెలుసుకొనవచ్చును.

Nandha Kumar
Industrials, Bhavani.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా గుణదల గ్రామ పంచాయతీ విస్తీర్ణములో యీ క్రింద పుదహరించిన పనులు జరిపించుటకు సీలు చేసిన టెండర్లు 9-2-56 తేదీ సాయంకాలం 5 గం. ల లోపల పంచాయతీ అధ్యక్షులచే తీసికొనబడును.

పని వివరం:

1. క్రీస్తు రాజపురములో గ్రంథాలయ పఠన మందిర నిర్మాణము చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 3 200/-
   ధరావతు మొత్తం రు. 160/-
2. కానూరుపోడు రోడ్డులో పుల్లేటిపై వంతెన నిర్మాణము.
   ఎస్టిమేటు మొత్తం రు. 2,400/-
   ధరావతు మొత్తం రు. 120/-

ఈ ఆఫీసు పనిచేయు వేళలలో ఎస్టిమేట్ల వివరములు, నిబంధనలు తెలిసికొనవచ్చును. ధరావతు సొమ్ము ముందుగా పంచాయతీ కార్యాలయములో చెల్లించి, రశీదు పనుపవలెను.

బెట్టి శ్రీరాములు, అధ్యక్షులు,
గుణదల గ్రామ పంచాయతీ, 31-1-56.

విజయవాడ మునిసిపాలిటీ

కాన్పుల అనుపత్రిలో ఆడ అసిస్టెంటు నర్సన్ ఉద్యోగమునకు అర్హతలుగల అభ్యర్థినుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి. జీతం స్కేలు రు 150-25/2-400ను (గ్రాట్యుయేట్లకు వెల్లకు రు 200/- తో ప్రారంభింపబడును.) మామూలు అలవెన్సులున్ను యివ్వబడును. దరఖాస్తులు దిగువ సంతకందారుకు 16-2-56 లోగా చేరవలెను. దరఖాస్తుదార్లు తమ లోగడ అనుభవము, అర్హతలు, వయస్సు మొదలైన వివరములను తెలుపవలెను.

వై. గురుపెద్దీ, కమీషనరు,
మునిసిపల్ ఆఫీసు, విజయవాడ, 31-1-56

నోటీసు

1913 ఇండియన్ కంపెనీల చట్టం విషయంలోను లిక్విడేషనులో వున్న ఒరియంటల్ పాల్టు కంపెనీ (1907) లిమిటెడ్ విషయములోను

ఇందుమూలమున తెలియపరచునదేమనగా, విశాఖపట్టణంలోని కంపెనీ ఆఫీసునందు 30-1-56 తేదీన సక్రమంగా జరుపబడిన పై కంపెనీ షేరుహోల్డర్ల అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఏగువ ప్రత్యేక తీర్మానం పాసు చేయబడింది.

1. మెంబర్ల వాలంటరీ లిక్విడేషన్ పద్ధతిలో ఓరియంటల్ పాల్టు కంపెనీ (1907) లిమిటెడ్ లిక్విడేట్ చేయబడును.

2. ఓరియంటల్ పాల్టు కంపెనీ (1907) లిమిటెడ్ వ్యవహారములను క్లోజింగ్ ఆఫ్ చేయుటకున్ను, ఏ మైన అవ్వులు చుట్టుకుమాల వాటిని తీర్చుటకు మరియు కంపెనీ ఆస్తులను అమ్మివేయుటకున్ను, మెంబర్లు వాలంటరీ లిక్విడేషనులో కార్యాలు ఏమ్ములలో లిక్విడేటరు చేయవలసిన విధులు నిర్వహించి నెరవేర్చుటకున్ను గోరీ వాలంటరీ లిక్విడేటరుగా యిందుమూలమున విశాఖపట్టణం సుహోదాలోనివారు శ్రీ వి ప్రసాదరావు ఎఫ్. సి. ఏ. గారిని లిక్విడేటరుగా నియమించుచున్నారు.

31-1-56 ఆర్. [illegible]

భారతి

(8 వ పేజీ తరువాయి)

[illegible] ఇంటి [illegible] ఇంటి [illegible] ఇంటి [

భిన్నకథ

(గత ఆదివారం సంచిక తరువాయి)

రచన

హసన్

ఆ సాయంత్రం సంధ్య వాలేసమయాన గోపీ పిల్లగాడి దొడ్లోకి వచ్చాడు సుందరమ్మ తులసి కోట ముందు కూచుని చూకరిల్లి వుంది. ధ్యాసలో ఆమె గారీ దేవిని ప్రార్థిస్తూ వుంది. గోపీ వచ్చి తల్లికి కొంచెం దక్కగా నుంచున్నాడు. సుందరమ్మ ఓ రెండు నిమిషాలు అలాగే కళ్ళు మూసుకు కూచుని బరిణలో వున్న కుంకుమ తీసి నిట్టనిట్టు పెట్టుకుంది. తులసి దళాలు రుండు గిల్లుకుని వెనక్కు తిరిగింది. గోపీ ఇంకేమీ మాట్లాడే మంచుని ఆత్రపడుతున్నాడు. తల్లితో అవసరమైన విషయాన్ని చెప్పేయాలని అతను చాలా తొందరగా అక్కడికి వచ్చాడు. కాని ఎంతకూ తల్లిగారి పూజ కాకపోతే ఉన్నట్టుండి గోపీకి చాలా కోపం వచ్చింది. అయినా అతను తమాయించుకున్నాడు. తన కాలు కాసేపుంతా వచ్చింది. తొంబరుపడి ఏమి చేయక ఆలోచిస్తూ చేస్తే ఒకనాగరి పాలం సినికి తెచ్చి పెట్టింది. గోపీ విముగ్గా తలగీరుకున్నాడు.

సుందరమ్మ తులసి దళాలు తుంచుని కళ్ళకు అద్దుకుని పక్కకు తిరుగుంగానే గోపీ తల్లికి పక్కగా జరిగాడు. దిక్కుమాలి తేబులోంచి దీపం తీసి గోపీ చేతులో పెట్టుకున్నాడు. సుందరమ్మ గోపీ చేతులో దండ చూడంగానే నిర్ధాంత పోయింది. తన దండే! గోపీ చేతులోకి ఎలా వచ్చింది? అనే ఆశ్చర్యపోతూ గోపీ ముఖంలోకి నిశ్చలంగా చూస్తూ నిలబడిపోయింది.

గోపీ ఏదుగా పున్న తల్లి ముఖంలోకి ఒక్కక్షణం చూచి తల దించుకున్నాడు. సుందరమ్మ కళ్ళు పెద్దవిగా చేసి తనవైపుకు విప్పాలంగా చూస్తోంది. గోపీ భయంతో కుంగి పోయాడు. "దండమ్మా! నేను తీసుకున్నాను." అన్నాడు గోపీ తలవంచుకునే.

సుందరమ్మ ఆనందంగా కొడుకును దగ్గరగా లాక్కుంది. సంతోషంతో ఆమె ఒక్కక్షణం తన్ను తానే మరిచిపోయింది. ప్రేమగా గోపీ బుగ్గలు నిమురుచూ "నా నాయనే! దండ ఇంతవరకూ ఎక్కడ దాచావు? ఏదో తమాషా తీసుకుంటావని నేను మొదటే అనుకున్నాను. నీ కోసం తప్పకుండా ఉంగరం చేయించి పెడతాను. ఇక వెళ్ళి కాసేపు చదువుకో" అన్నది సుందరమ్మ.

గోపీ ఇంతసేపూ తల్లిగారికి ఎదురుగా నుంచుని ఆమె మొఖంలోకి చూస్తూ వున్నాడు. సుందరమ్మ ఎంతో ఆప్యాయంగా తనను దగ్గరగా తీసుకుని లాలిస్తూవున్నా గోపీకి మనశ్శేమీ లేనట్టుండలేదు. అతను ఇంకా అలాగే నుంచున్నాడు.

సుందరమ్మ కొడుకు చేతిలో దండ తీసుకుని అట్టి తిప్పి చూచింది. దండలో ఏమైనా దెబ్బ తగిలిపోయిందేమోనని ఆమె కొంచెంసేపు ధ్యానంగా చూచింది. ఆ తరువాత సంతోషంతో నివృత్తి పొందాక, దండ తీసి మెళ్ళో వేసుకుంటూ, "ఇంకా నుంచున్నావేం గోపీ! వెళ్ళి కాసేపు చదువుకో నాయనా! తరువాత భోంచేద్దువుగాని" అన్నది.

గోపీకి తల్లిమీద కోపం మరీ ఎక్కువైంది. దండ చేతిలోకి రావడంతోనే మరొక ఆలోచన కలుగకుండా, తల్లిగారు చూపిస్తున్న మామూలు ప్రేమ అతనికి చాలా విసుగు పుట్టించింది. అసలు గోపీ చాలవరకు సమాధాన పడ్డాడు. మెల్లగా అన్నాడు: "ఒకవేళ కాకమ్మ దండ తీసుకుంది...నేనూ."

సుందరమ్మ ఒక్కక్షణం ఆలోచించింది. గోపీ ఇలా ఎందుకు ఆవేదన పడుతున్నాడో అమెకు బాగా తెలుసు. భారతి మీద ఆకారణంగా తన్ను చేసిన నింద గోపీని ఇప్పుడు కలవరపెడుతూ ఉన్నదని సుందరమ్మ గ్రహించింది. కాని ఆమె ఏ మాత్రం తొణకలేదు. గోపీని మంచి మాటలతో తిప్పివేసుకుంది.

"నీకర్థమైతే ఏం నాయనా! ఇప్పుడా కాకమ్మతో నీకు పనేమిటి? మన దండ మనకు చేరిందిగా" అన్నది సుందరమ్మ. మళ్ళీ కొంచెం తాపి, ప్రేమగా తలపైన చేతితో నిమురుతూ "ఇదిగో చూడు గోపీ! ఇప్పుడు నువ్వు చదువుకోవాలి. ఇప్పుడు నువ్వు ఏ పనీ చేయకూడదు